ప్రజాశక్తి

శుక్రవారం 28 ఏప్రిల్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

విపక్ష సభ్యుల సస్పెన్షన్ మధ్య

వైసిపి ఆఫీసుకు కార్మిక శాఖ స్థలం కేటాయింపు

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించాలని టిడిపి, సిపిఎం సభ్యుల పట్టు
- విఎంసి కౌన్సిల్‌లో రగడ
- నిరసన తెలిపిన విపక్షాలు

ప్రజాశక్తి - విజయవాడ : విపక్ష సభ్యుల సస్పెన్షన్ మధ్య అత్యంత విలువైన విద్యాధరపురం లేబర్ కాలనీలోని ఎకరం పది సెంట్ల స్థలాన్ని 33 ఏళ్లపాటు అధికార వైసిపి కార్యాలయానికి కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానించింది. ఈ అంశంపై అటు అధికార వైసిపికి, ఇటు విపక్ష టిడిపి, సిపిఎం సభ్యుల మధ్య ముందుగా తీవ్ర వాదోపవాదాలు సాగాయి. టిడిపి ఇచ్చిన సవరణ తీర్మానంపై ఓటింగ్‌కుగానీ, సిపిఎం ఇచ్చిన డీసెంట్ నోట్‌నుగానీ అధికారపక్షం కనీసం రికార్డు చేయలేదు. వివరణా ఇవ్వలేదు. ఆ స్థలాన్ని ప్రజోపయోగ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినియోగించాలని మేయర్ పోడియం వద్దకు వెళ్లి విపక్షాలు కోరిన పాపానికి టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు నెల్లిబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబును కౌన్సిల్ నుంచి సస్పెండ్ చేశారు. విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో రూ.100 కోట్లకుపైగా విలువైన స్థలాన్ని ఏడాదికి రూ.1000 అద్దె ప్రాతిపదికన వైసిపి కార్యాలయానికి లీజుకిచ్చే అజెండాలోని 14వ అంశాన్ని (మిగతా 6లో)

కౌన్సిల్ హాలు వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు బాలస్వామి, సత్యబాబు, విపక్ష సభ్యులు, పక్క చిత్రాల్లో మేయర్ భాగ్యలక్ష్మి, వైసిపి ఫ్లోర్‌లీడర్ సత్యనారాయణ, ఎంఎల్‌ఎలు వెలంపల్లి, విష్ణు, కమిషనర్ దినకర్

నిర్మల్ హృదయ్ భవన్‌పై 'రాజకీయం'

నిర్మాణాలపై ప్రశ్నించిన టిడిపి

ఆగ్రహించిన ఎంఎల్‌ఎ వెలంపల్లి

అధికారుల తప్పిదంతో నష్టపోయిన సిపిఎస్ ఉద్యోగులు : బోయి సత్యబాబు

పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు వ్యాఖ్యలు కౌన్సిల్‌లో తీవ్ర దుమారం రేపాయి. ఆయన వ్యాఖ్యలతో ఎంఎల్‌ఎ వర్సెస్ ప్రతిపక్ష టిడిపి కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వైసిపి, టిడిపి నేతల అవినీతి అక్రమాలు, కేసులపై వాదులాడుకున్నారు. ఒకరికొకరు అవినీతి భాగోతాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. దీంతో కొద్దిసేపు కౌన్సిల్ వేడెక్కింది. ఎంజి రోడ్డులోని రాఘవయ్యపార్కు పక్కన ఉన్న నిర్మల హృదయ్ భవన్ నిర్వాహకులు పార్కు స్థలంలో కూడా నిర్మాణాలు చేస్తున్నట్లుగా ఉందని, దీనిపై అధికారులు సమాధానం ఇవ్వాలని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి కోరారు. దీంతో (మిగతా 6లో)

డిగ్రీ కళాశాలకు కేటాయించాలని విపక్షాల ప్రదర్శన

విద్యాధరపురం లేబర్ కాలనీలోని కార్మిక శాఖ స్థలాన్ని వైసిపి కార్యాలయానికి కేటాయించకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించాలని, నగరంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిడిపి, సిపిఎం సభ్యులు ప్రదర్శనగా కౌన్సిల్ హాలుకు చేరుకున్నారు. విఎంసి ప్రధాన కార్యాలయ ప్రాంగణంలోని ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద నుంచి కౌన్సిల్ హాలు వరకు విపక్ష సభ్యులు ప్లకార్డులు, బ్యానర్ (మిగతా 6లో)

ప్రజలు నిలదీసే దుస్థితి వచ్చింది

అభివృద్ధి పనులపై అధికార వైసిపి కార్పొరేటర్ల ఆవేదన

అంతా అధికారుల తప్పే అన్నట్లు మాట్లాడిన ప్రజాప్రతినిధులు

ప్రజలు ఎంతో ఆశించి తమను గెలిపించారని, అధికారం చేపట్టి రెండేళ్లవుతున్నా కనీసంగా డివిజన్లలో కనీసం ఒక్క పనీ చేయించలేకపోవడంతో ప్రజలు నిలదీసే పరిస్థితి వచ్చిందని కౌన్సిల్ సాక్షిగా పలువురు అధికార వైసిపి కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలేమోగానీ ప్రజల నుండి ఎదురవుతున్న ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు. గురువారం జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సాక్షిగా మంచినీటి సమస్య దగ్గర నుంచి రోడ్లు, డ్రైనేజి, యుజిడి, కుక్కల బెడద, నిలిచిన అభివృద్ధి పనులు తదితరాలను వారు ఏకరువు పెట్టారు. అయితే ఆ నెపమంతా అధికారులదే అన్నట్లు, అధికారపక్షం బాధ్యతేమీ లేదన్నట్లుగా వ్యాఖ్యానించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఓ అడుగు ముందుకేసి పనులు చేయలేనప్పుడు శంకుస్థాపనలు చేసేది ఎందుకండీ అంటూ (మిగతా 6లో)

పోస్టల్ యూనియన్ల గుర్తింపు రద్దు అప్రజాస్వామికం

ఎన్‌ఎఫ్‌పిఇ సర్కిల్ సెక్రటరీ బి శ్రీధర్ బాబు

హెడ్ పోస్టాఫీసు వద్ద ఉద్యోగుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : పోస్టల్ రంగంలోని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్‌ఎఫ్‌పిఇ), ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐపిఇఎ) గ్రూప్ సి ఉద్యోగ సంఘాల గుర్తింపును రద్దు చేయడాన్ని ఎన్‌ఎఫ్‌పిఇ సర్కిల్ సెక్రటరీ బి శ్రీధర్ బాబు ఖండించారు. పోస్టల్ అధికారులు చేసిన ఈ చర్య అప్రజాస్వామికం, అన్యాయం, మోసపూరితమని అన్నారు. వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, గుర్తింపును కొనసాగించాలని డిమాండ్ చేశారు. స్థానిక వన్‌టౌన్ హెడ్ పోస్టాఫీస్ వద్ద గురువారం భోజన విరామ సమయంలో పోస్టర్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతాంగ ఉద్యమానికి, సిఐటియుకు, సిపిఎంకు ఆర్థికంగా సహాయం చేశారనే నెపం మోపి ఈ రెండు యూనియన్ల గుర్తింపును రద్దు చేశారని చెప్పారు. ఈ రెండు పోస్టల్ సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఫెడరేషన్‌లో భాగమని తెలిపారు. ఫెడరేషన్ పిలుపుమేరకు రైతాంగ ఉద్యమానికి మద్దతుగా ఫెడరేషన్‌కు తమకు తోచిన సహాయం చేశామని చెప్పారు. ప్రపంచ కార్మిక సంఘాల ఫెడరేషన్ డబ్ల్యూఎఫ్‌టియుకు తమ సంఘాలు అనుబంధంగా ఉండడంతో చెల్లించిన మొత్తాలకు బిఎంఎస్ సంఘాల ఫిర్యాదు మేరకు రాజకీయ ఉద్దేశాన్ని అంటగట్టారని చెప్పారు. ఆర్ఎస్ఎస్, బిజెపిలకు అనుబంధంగా పనిచేస్తున్న బిఎంఎస్ పోస్టల్ రంగంలో ఎదగలేదని అక్కసుతో ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ పేరిట పోస్టల్ సేవలను ప్రైవేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా తమ సంఘాలు పోరాడడాన్ని సహించలేక ఇటువంటి తప్పుడు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మే 2వ తేదీన ఈ నిరంకుశ చర్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న పోస్టర్ ఉద్యోగులు

మహిళా రెజ్లర్లను వేధించిన

బిజెపి ఎంపిని అరెస్టు చేయాలి

ప్రజా సంఘాల ధర్నాలో నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహిళా రెజ్లర్లను వేధించిన బిజెపి ఎంపి బిజు భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక లెనిన్ సెంటర్‌లో గురువారం ధర్నా నిర్వహించారు. బిజెపి ఎంపిని తక్షణం అరెస్ట్ చేయాలని, బాధిత రెజ్లర్లకు రక్షణ కల్పించాలని కోరుతూ ప్రజాసంఘాల నేతలు నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈధర్నాలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ బిజెపి...భేటీ పడావో భేటీ బచావో అంటోందని, కానీ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు .మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బిజెపి ఎంపిని వెంటనే అరెస్ట్ చేసి, అతని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే వారిని వేధించడం, వారిపై అత్యాచారాలు చేయడం దుర్మార్గమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులకు, మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయకుమార్ మాట్లాడుతూ లైంగికంగా వేధించిన బిజెపి ఎంపిని అరెస్ట్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా అరెస్టు చేయకపోవడం, హైకోర్టు ఎఫ్ఐఆర్ నమోదు చేయమన్నా ఢిల్లీ పోలీసులు నమోదు చేయకపోవడం అత్యంత దారుణమన్నారు. తక్షణం డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడి బాధ్యతల నుండి ఎంపిని తప్పించాలన్నారు. దేశ రాజధానితోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా నాలుగు రోజుల నుంచి ఆందోళనలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కష్ణయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాణి, సిఐటియు రాష్ట్ర ఆఫీస్ బేరర్ రమాదేవి, ఆర్.వీ నరసింహారావు, నూర్ అహ్మద్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ.ఆంజనేయులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కష్ణ, ఎన్ నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, నాయకులు గాదె ఆదిలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు ఎన్.సిహెచ్ సుప్రజ, ఏ.కమల, ఎం.వి.సుధాకర్, ఇ.వీ.నారాయణ, కె.దుర్గారావు, డివైఎఫ్ఐ నాయకులు నిజాం తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ లెనిన్ సెంటర్లో ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

ఇంటర్ విద్యార్థులకు ఎంఎల్ఏ అభినందన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తేజ డివిఆర్ కళాశాల కు చెందిన అధ్యాపకులు ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలిసి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావుని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నిన్న

విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పేదరికం సంకెళ్లు తెంచాలంటే చదువే పెద్ద ఆయుధమని, విద్య ఒక కుటుంబం స్థితిగతులను, సామాజిక అసమానతలను రూపుమాపుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని కొడవటికల్లు లాంటి గ్రామీణ ప్రాంతానికి చెందిన రాచబంటి రేణుక ఇంటర్మీడియట్‌లో 987 మార్కులు సాధించటం హర్షణీయమన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన గాయత్రి, భార్గవిలతో పాటు అధ్యాపకులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో తేజ డీవీఆర్ కళాశాల గౌరవ అధ్యక్షులు ఆళ్ల రాంబాబు, ప్రిన్సిపల్ శిరివెళ్ల శ్రీనివాసరావు, వలి తదితరులు పాల్గొన్నారు.

నందిగామ ఎసిపిగా జనార్దన్‌నాయుడు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఎసిపిగా జనార్దన్ నాయుడు నియమితులయ్యారు. ప్రస్తుతం ఉన్న ఏసీపి జి.నాగేశ్వర్‌రెడ్డి కాశిబుగ్గ బదిలీ అయ్యారు. నందిగామ నూతన ఏసిపిగా కే జనార్దన్ నాయుడు తిరుపతి నుండి నందిగామకు బదిలీ అయ్యారు.

కొండపల్లిలో సబ్‌కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మరియు విజయవాడ సబ్‌కలెక్టర్ అతిథిసింగ్ కొండపల్లి 2వ వార్డులో

ఆకస్మిక పర్యటన చేపట్టారు. 2వ వార్డులో సమస్యల గురించి ఉన్నత అధికారులకు ఫిర్యాదు రావడంతో ఫీల్ట్ ఎంక్వయిరీ చేశారు. ఎంక్వయిరీ నిమిత్తం ఎబియం పేట మొత్తం కలియతిరిగారు. మురుగు కాల్వలు నిర్మించాలని నీటి వసతి పెంచాలని కమ్యూనిటీ హాలు ని ర్మించాలని స్థానిక ప్రజలు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. సాధ్యమైనంత త్వరగా ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లులను ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లను ఆమె ఆదేశించారు. పర్యటనలో మున్సిపల్ కమీషనర్ ఎఈ ఇతర మున్సిపాలిటీ సిబ్బంది 2వ వార్డు కౌ న్సిలర్ వైసిపి నాయకులు సబ్‌కలెక్టర్ వెంట ఉన్నారు.

అత్యాచారం, హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి-కంచికచర్ల: చిన్నారిని అత్యాచారం చేసి హత్యచేసిన కేసులో నిందితుడికి జీవిత కాలం శిక్ష పడినట్లు నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్రకుమార్ తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరి 7న కీసర ఇన్వెంటా కర్మాగారం ప్రక్కన సుబాబుల తోటలో ఒక చిన్నారిని హత్యాచారం చేసిన వ్యక్తికి గురువారం మచిలీపట్నం ఫోక్స్ కోర్టు స్పెషల్ జడ్జి మహమ్మద్ పజులుల్లా జీవితకాల కఠిన కారాగారి శిక్ష విధించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం దొండపాడు గ్రామానికి చెందిన పేడాల కోటయ్య అనే వ్యక్తి కీసర గ్రామంలో చెత్త కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు సేకరించి అమ్మి వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతని పెద్ద కుమార్తెను వరుసకు బాబాయి అయినటువంటి పెడాల సైదులు ఒక బల్లరిక్ష రిక్షాపై తీసుకువెళ్లి సుబాబుల్ తోటలో ఎవరూ లేని నిర్మానుష ప్రదేశంలో ఆ చిన్నారిపై అఘాయిత్యం చేసి ఆమె తల్లిదండ్రులకు తెలిస్తే ప్రమాదమని చిన్నారిని అత్యంత పాసవీకంగా రాయితో కొట్టి చంపాడు. రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి ఆధారాలు లేని కేసులో పక్కా ఆధారాల సేకరించి నిందితుడు సైదులను కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. ముద్దాయి వాన్మూలం మెడికల్ రిపోర్టులు ఆధారంగా చిన్నారిపై అత్యాచారం జరిగినట్లుగా నిర్ధారించి చార్జి సీటు దాఖలు చేశారు. నేరం రోజు కావడంతో సైదులుకు 2000 రూపాయలు జరిమానాలతో పాటు చనిపోయే వరకు యావజీవ కఠిన కారాగార శిక్ష విధించారు. బాధ్యత బాలిక తల్లిదండ్రులకు నాలుగు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిస్టిక్ లెగల్ సెల్ సర్వీస్ అథారిటీ ని న్యాయమూర్తి ఆదేశించారు.

ఎ.కొండూరు ప్రాంతంలో డయాలిసిస్ కేంద్రం

- ప్రజారోగ్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ ప్రకాష్ డిమాండ్
- పిహెచ్‌సిని పరిశీలించిన వేదిక బృందం

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధులు వేగంగా పెరుగుతున్నందున వెంటనే అక్కడ డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభించాలని ప్రజారోగ్య వేదిక ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. అక్కడే వారానికి ఒకరోజు కిడ్నీ వ్యాధిగ్రస్తులను చూసే విధంగా ఎ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నెఫ్రాలజిస్ట్‌ను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె సాయి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మామిడి సీతారామారావు, కోశాధికారి లీలా, సీఐటీయూ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తదితరులతో కూడిన ప్రజారోగ్య వేదిక బందం గురువారం ఎ. కొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. పిహెచ్‌సిలో ఉన్న రోగులను, రోగుల బంధువులను వివరాలు అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా విజయప్రకాష్ మాట్లాడుతూ ఐదేళ్లుగా ఏ కొండూరు ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని, మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని, వైద్య చికిత్స కోసం వారు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అక్కడే డయాలిసిస్ సెంటర్ ఉంటే రోగులకు సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. వ్యాధిగ్రస్తులకు కిడ్నీ వ్యాధి ముదిరిపోయి డయాలిసిస్ వరకు రాక మునుపే దానిని అరికట్టేందుకు కషి చేయాలని పేర్కొన్నారున. వ్యాధి తీవ్రత పెరగకుండా చేస్తే అత్యధిక ప్రజల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రస్తుతం మండలంలోని కొన్ని తండాలకు మాత్రమే కష్ణా నది నీటిని ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారని, ఈ నీటిని మండలంలోని అన్ని గ్రామాలకూ సరఫరా చేయాలని కోరారు. శాశ్వత ప్రాతిపదికన కష్ణా నది నీటిని అందించే ఏర్పాట్లను చేయాలన్నారు. అప్పుడే ఫ్లోరైడ్, సిలికా ప్రభావం నుండి ప్రజలను కాపాడవచ్చని అన్నారు.

5 నుండి మ్యాజిక్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని ఐదు కేంద్రాలలో మే 5 నుండి 14వ తేదీ వరకు మ్యాజిక్ ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు బాలోత్సవం అధ్యక్షులు ఎస్.పి.రామరాజు, ప్రముఖ ఇంద్రజాలికులు క్రాంతికార్ తెలిపారు. బాలోత్సవ భవన్లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గవర్నరుపేటలోని బాలోత్సవ భవన్ (సెల్ : 88850 00171), దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాల (93911 63508), మొగల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల (94900 98042), పటమటలోని సర్వోత్తమ గ్రంథాలయం (94408 01883), వన్‌టౌన్లోని కెబిఎన్ కళాశాల (94900 98408)లో శిక్షణ ఉంటుందన్నారు. 8-15 ఏళ్ల మధ్య వయసు ఉన్న పిల్లలకు ప్రతిరోజూ ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు 30 మ్యాజిక్ అంశాల్లో శిక్షణ ఉచితంగా ఇస్తామని తెలిపారు. మేజిక్ మెటీరియల్‌ను పిల్లలే కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు క్రాంతికార్ 63012 17365 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు తమ పేర్లను మే 2వ తేదీలోపు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టి.క్రాంతికిరణ్, పి.ఐజాక్ పాల్గొన్నారు.

విఓఎలకు శిక్షణ

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని ఆయా గ్రామాల సమైక్య సంఘాల సభ్యులకు గురువారం స్థానిక ఐకెపి కార్యాలయంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఆయా సంఘాల సమగ్ర సమాచారం గతంలో పొందుపరిచిన యాప్ నందు తప్పులు దొర్లినట్లు ఇన్స్ట్రక్టర్లు తెలిపారు. వీటిని పునరుద్ధరించేందుకు నూతన ంగా లోకోస్ అనే యాప్ ను అమలులోకి తీస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా గ్రూపుల సమగ్ర సమాచారం తప్పులు లేకుండా పొందుపరచుకోవాలని అందుకు తగిన మెలకువలను వివరించారు. ఇప్పటివరకు ఈ సమాచారం రాష్ట్రస్థాయిలో మాత్రమే ఇకనుండి జాతీయస్థాయిలో ఈ వివరాలు డిస్ప్లే కానున్నట్లు తెలిపారు మూడు రోజులు పాటు జరిగిన శిక్షణలో ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు వెదురు లింగమ్మ, ఏపిఎం నాగరాజు, ఇన్స్ట్రక్టర్ టి.కిషోర్ పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 2,4 వ సచివాలయములను గురువారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ నందు సచివాలయ సెక్రెటరీల మూవ్మెంట్ రిజిస్టర్లు, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని తెలిపారు. సమయ పాలనా పాటించని సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేయవలసినదిగా ఆదేశించారు. అంతేకాకుండా రికార్డ్స్ సక్రమముగా ఉంచవలసినదిగా, సకాలములో పెన్షన్ అమౌంట్ పంచగా మిగిలిన మొత్తమును, సచివాలయము నందు సర్వీసెస్ కొరకు కట్టిన చలానా అమౌంట్‌ను బ్యాంకులో జమ చేయాలన్నారు.

ఓల్గా అకాడమీ ధీరజ్‌కు పతకాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఆర్చరీ వరల్డ్ కప్‌లో నగరానికి చెందిన చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమి క్రీడాకారుడు బొమ్మదేవర ధీరజ్ పతకాలు సాధించడం అభినందనీయమని చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమి అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ అన్నారు. మహానాడురోడ్డులోని చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమి నందు ధీరజ్‌కు అభినందన సభ గురువారం ఉదయం నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ టర్కీలో ఏప్రియల్ 18 నుండి 23వ తేదీ వరకు వరల్డ్ ఆర్చరీ పోటీలు జరిగాయని తెలిపారు. ఇందులో వరల్డ్ కప్ స్టేజ్-1లో రికర్వ్ జట్టులో ప్రాతినిధ్యం వహించి భారత పురుషుల జట్టులో బొమ్మదేవర ధీరజ్ జట్టు ప్రతిభ చూపడంతో పతకం సాధించినట్లు తెలిపారు. దీరజ్ వరల్డ్ కప్ స్టేజ్ -1లో మొదటిసారిగా ఆడటం ద్వారా రెండు పతకాలు సాధించి వరల్డ్ ఆర్చరీ ర్యాంకిలంగ్‌లో వరల్డ్‌కప్‌కు ముందు 256 ర్యాంకర్‌గా ఉన్న ధీరజ్ ఈవరల్డ్ కప్‌లో పతకాలు సాధించడం ద్వారా తన వ్యక్తిగత వరల్డ్ ఆర్చరీ ర్యాంకింగ్‌ను 62వ స్థానానికి చేరుకున్నాడని తెలిపారు. ధీరజ్ నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో బిఎ డిగ్రీ చదివాడని తెలిపారు. 2006లో ఆర్చరీలో శిక్షణ కోసం తమ అకాడమికి వచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని అభినందించారు. పతక విజేత బొమ్మదేవర ధీరజ్ మాట్లాడుతూ తాను ఈస్థాయికి రావడానికి తన గురువు లెనిన్, చెరుకూరి ఓల్గా అర్చరీ అకాడమి, తన తల్లిదండ్రులు కారణమని తెలిపారు. రానున్న వలర్డ్ కప్ స్టేజ్ -2లో , ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనూ, ఏషియన్ గేమ్స్‌లోనూ మెరుగైన ప్రతిభను ప్రదర్శించం ద్వారా 2024లో పారిస్‌లో జరుగనున్న ఒలింపిక్స్‌లో అర్హత సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

మిక్ కళాశాల విద్యార్థిని అదృశ్యం

ప్రజాశక్తి-కంచికచర్ల: స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రిషిత అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. బుధవారం కళాశాల నుండి అనుమతి

తీసుకుని బయటికి వెళ్లిన రిషిత తిరిగి కళాశాలకు చేరలేదని కళాశాల యాజమాన్యం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. కోడూరు మండలం మందలపాక గ్రామానికి చెందిన రిషిత తన ఇంటికి కూడా వెళ్లలేదని తెలిపారు.

కేశఖండన ఛార్జీ పెంపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో మే 1వ తేదీ నుండి కేశఖండన శాల టిక్కెట్ రుసుము రూ.25 నుండి రూ.40కు పెంచుతున్నట్లు ఆలయ ఇఓ భ్రమరాంబ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ: వెండి, బంగారం ఆభరణాల చోరీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు కేజీల వెండి, 30 గ్రాముల బంగారు ఆభరణాలను కృష్ణలంక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ బందావన్ కాలనీలోని సిరీస్ రాజు ఇంట్లో చోరీకి పాల్పడిన 18వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పీరుబాబు బావమరిది దుర్బేసుల కరీముల్లాగా పోలీసులు గుర్తించారు. సీసీ పుటేజ్ ఆధారంగా నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎపి స్టేట్ మైనారిటీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె ఇక్బాల్ అహమ్మద్‌ఖాన్ కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గాను సందర్శించారు. ఆ స్థాన పీఠాధిపతి, షాబుఖారి నిత్యాన్నదాన లంగర్‌ఖానా నిర్వాహకులు అల్తాఫ్‌బాబా చైర్మన్‌కు ఆహ్వానం పలికారు. ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ దర్గాలో బాబాకు ప్రత్యేక చాదర్‌పూలు సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల కడుపునింపేందుకు అల్తాఫ్‌బాబా చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. దర్గాకు వచ్చే యాత్రికులకు బ్రిడ్జి సమస్యగా మారిందని త్వరలోనే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కొండపల్లిలో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిని రికవరీ చేసి ముస్లింల అభివృద్ధికి వాటిని వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య ప్రభుత్వ ఖాజీ సయ్యద్ హబీబుల్లా హుస్సేన్, షాబుఖారి దర్గా ముత్తవలీ రహీముల్లాషా, కార్పోరేటర్ ఎండి ఇర్ఫాన్, కౌసర్‌బేగం, న్యాయవాదులు రెహమాన్, మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

కొండపల్లిలో స్వచ్ఛ భారత్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: గ్రామాలను స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉంచడం ద్వారానే స్వచ్ఛ భారత్ సాధించవచ్చని డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహబాష తెలిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొండపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా సాయి చంద్రనగర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కౌన్సిలర్ కౌసర్‌బేగం, కొండపల్లి డివిజన్ ప్రైవేట్ విద్యాసంస్థల అధ్యక్షులు మొహమ్మద్ హబీబుల్లా, హైకోర్టు న్యాయవాది బి.సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని వినతి

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ మస్తాన్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆఫ్‌లైన్‌లో మిల్లులకు తోలిన ధాన్యం ఆన్లైన్ కాకపోవడానికి సంబంధించి రైతులు, మిల్లర్లతో మండల తహసీల్దార్ మస్తాన్ గురువారం పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ముదునూరు గ్రామానికి చెందిన 118 మంది రైతులు 850 మెట్రిక్ టన్నుల ధాన్యం ఫిబ్రవరిలో ఆఫ్లైన్లో రైతుభరోసా కేంద్రం ద్వారా వివిధ ప్రాంతాలలోని రైస్‌మిల్లులకు తోలారు. నెలలు గడుస్తున్నా ఆఫ్లైన్లో తోలిన ధాన్యం ఆ న్లైన్ చేయకపో వడంతో ఆగ్రహించిన రైతులు ఇటీవల రైతుభరోసా కేంద్రానికి తాళం వేసి ఆందోళన చేశారు. కొందరు రైతులు జిల్లా ఉన్నతాధికారులను కలసి తమ సమస్య వివరించి న్యాయం చేయాలని కోరారు. దీంతో రైతులు, రైస్ మిల్లర్లతో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి సమావేశం నిర్వహించగా ఆఫ్లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.1530 వచ్చేలా చూడాలని రైతులు పట్టుబట్టారు. ఈ విషయమై తహసీల్దార్ మిల్లర్లతో మాట్లాడగా ఆన్లైన్ చేసేలా చూడాలని, ముతక రకం బియ్యం ధర తక్కువగా ఉన్న నేపథ్యంలో రూ. 1400కు మించి ఇవ్వలేమని కరాఖండిగా చెప్పారు. ఆన్లైన్ చేయాలన్న డిమాండ్ ఉన్నతాకారులకు తెలియజేసి ఈనెల ఆఖరిలోపు రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రైతులకు నచ్చచెప్పారు. రైతులు కొల్లిరవి, మురళీకష్ణ, దాసేరవి, శ్రీనివాసరావు, మొవ్వ దుర్గా తదితరులు పాల్గొనగా వారికి రైతు సంఘ నాయకులు జమలయ్య, శివనాగేంద్రం, అన్నే సుబ్బారావు మద్దతుగా నిలిచారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

దళారులతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేసిన ముదునూరు రైతుభరోసాకేంద్ర సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ముదునూరు పీఏసీఎస్ చైర్పర్సన్ పాలడుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ముదునూరులో రైతుల సమస్యపై గురువారం విలేకరులతో మాట్లాడారు. రైతులు ఆఫ్లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేసే సమయంలో అక్రమాలకు పాల్పడిన ఆర్బీకే సిబ్బంది, బాధ్యులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సమస్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్(కృష్ణా) : లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని కష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. భగీరథ మహర్షి జయంతి వేడుకలను కలెక్టర్ ఛాంబర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, మహర్షి భగీరథుడు మహా జ్ఞాని, పరోపకారానికి పెట్టింది పేరని అన్నారు. అకుంఠిత దీక్షకు, సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నయినా లెక్కచేయకుండా అనుకున్నది సాధించేవారిని భగీరథునితో పోలుస్తారని, ఎవరైనా కఠోర శ్రమ చేసి దేన్నయినా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని ఈనాటికి చెప్పుకుంటామని నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. భగీరథ దీక్షతో ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఇడి, బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ ఏ. శ్రీనివాసరావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై. ఇందిరా, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, వాణిజ్య విభాగ అధ్యక్షులు కోటిరెడ్డి భీమారావు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మాదక ద్రవ్యాల తీసుకోవడం వల్ల కలిగే నష్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని విభిన్న ప్రతిభావంతులు, టి.జి మరియు వయో వద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి. రామ్ కుమార్ పేర్కొన్నారు. నషా ముక్త భారత్ అభయాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పివిపి సిద్దార్థ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమము లో భాగంగా, నేటి యువత మత్తు పదార్థాలకు ఏ విధముగా బానిసలు అవుతారు దాని వలన వచ్చే దుష్పరిణామాలపై ప్రతి విద్యార్థి అవగాహనా కలిగి ఉండాలన్నారు. చిన్న చిన్న కారణాలతో నేటి యువత చెడు వ్యసనాలకు బానిస లౌతున్నరని దీనివల్ల వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందన్నారు.కాబట్టి యువత అప్రమత్తంగా ఉంటు మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం వ్యాచారచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. కె. శివాజీ బాబు ,పి.వి.పి. సిద్ధార్థ కాలేజీ,ప్రిన్సిపల్ శ్యామ్, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్ పాల్ స్లూయిస్‌లను పునర్నిర్మించాలి : టిడిపి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల దిగువ ప్రాంతంలో వేల ఎకరాల పంట భూములను బీడు భూములుగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని కోడూరు మండల మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావు అన్నారు. మండల టిడిపి నేతలు శిధిలావస్థకు చేరిన పాలకాయ తిప్ప అవుట్ పాల్స్ స్లూయిస్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సముద్రపు కరకట్ట వెంబడి ఉన్న అవుట్ పాల్స్ స్లూయిస్ గేట్లు పూర్తిగా పాడై శిధిలావస్థకు చేరుట కారణంగా నేరుగా సముద్రపు ఉప్పునీరు మురుగు కాలువల ద్వారా పంట పొలాల్లోకి చేరి సుమారు 4వేల ఎకరాల సాగు భూమి బీడు భూమిగా మారిందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా అవుట్ పాల్స్ స్లూయిస్, నిర్మాణ విషయంలో రైతుల సమస్యల పరిష్కార విషయంలో ,స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రైతు కుటుంబాల ఆవేదనను గుర్తించి అవుట్ పాల్స్ స్లూయిస్ లను వెంటనే పునర్నిర్మాణం చేసి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట రాంబాబు,మద్దూరి కాంతారావు, వేములపల్లి రాజేష్,కాగిత ప్రసాద్,మేడా శివాజీ, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్,గుంటూరు గిరి, మోకా చంద్రయ్య, చన్ను నరసింహారావు, చన్ను బాబూరావు, చన్ను, నాగరాజు, చన్ను రామచంద్రరావు పాల్గొన్నారు.

లోపభూయిష్టమైన ముడా ప్లాన్‌కు వ్యతిరేకం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : లోపభూష్టమైన ముడా ప్లాన్ పూర్తిగా వ్యతి రేకిస్తున్నామని, మూడా ప్లాన్ అంటే పేర్ని నాని సొంత ఆస్తి డాక్యుమెంటో లేక పేర్ని నాని చెప్పే కొల్లు రవీంద్ర ఆస్తి కాయితాలో కాదని 30 సంవత్సరాల బందరు ప్రజల అభివద్ధి సోపానం అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే 30 సంవత్సరాల సంబంధించి మూడ మాస్టర్ ప్లాన్ ఏర్పాటుపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని అది ఒకరికి సంబంధించిన సొంత ఆస్తి వివరాలు లాగా కొట్టి పారేయడం, అందులో ఎప్పుడు కావాల్సి వస్తే అప్పుడు మార్పులు చేసుకోవచ్చు అని అవగాహన రాహిత్యంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎప్పుడు కావాల్సి వస్తే అప్పుడు మాస్టర్ ప్లాన్లు మార్చుకునే విధానం ఉంటే ఇంకా మాస్టర్ ప్లాన్ ఎందుకు రూపొందించడం దానికోసం ఇంత హడావిడి చేయడం ఎందుకు? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి వెంకట బాబా ప్రసాదు ,గొర్రెపాటి గోపీచంద్ , ఇలియాస్ పాషా కాగిత వెంకటేశ్వరరావు, పిప్పళ్ల కాంతారావు, కోస్తా మురళి, గుండు పాలెం బసయ్య, రాజులపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

గుడివాడలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక 14వ వార్డులోని పంచవటికాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమన్ని వార్డు ఇన్‌చార్జి ముళ్ళపూడి రమేష్‌చౌదరి అధ్యరంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా రావి ఇంటింటికీ వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చినందుకు ఇదేం కర్మ అని ప్రజలు అనుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నారా లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు రోడ్ షోలకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటాన్ని చూసిన వైసిపి నేతల్లో వణుకు మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల

రాంబాబు, వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, టిడిపి నేతలు శొంటి రామకష్ణ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పమిడిముక్కల : జగనన్న ప్రభుత్వంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధిచెందుతున్నాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి 20 లక్షలు రూపాయలతో పనులు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 60 లక్షల రూపాయలు, దాత ఎన్నారై వంగవరపు శారద 30 లక్షలు, గ్రామస్తులు అందరూ కలిపి 30 లక్షల పైగా సమకూర్చారన్నారు. పార్టీలకు అతీతంగా అమ్మఒడి వసతి దీవెన, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, మాజీ ఎంపీపీ సొంటి వెంకటేశ్వరావు, సోమరాజు, పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, వైయస్సార్ పార్టీ నాయకులు ఎలమంచిలి గణేష్, పాతూరు చంద్రపాల్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, అగ్నిపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎపిఎస్‌పిఎఫ్ ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ గుప్తా

ప్రజాశక్తి-గన్నవరం : విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించి జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.కె.వి.యన్.గుప్తా తెలిపారు.గన్నవరం ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ డా:కె.యన్.రావు,ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం.కె.వి.యన్.గుప్తా ఆధ్వర్యంలో గురువారం విజయవాడ శ్రీకర హాస్పిటల్ సౌజన్యంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్ గుప్తా మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. మనిషికి తెలియకుండా శరీరంలో వచ్చే కొన్ని మార్పులను తెలుసుకునేందుకు నేడు ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో విధులు నిర్వహిస్తున్న వివిధ హోదాల్లో ఉన్న 161 మంది పోలీస్ సిబ్బందికి ఎస్పీఎఫ్ కమాండెంట్ కె.యన్.రావు ఆధ్వర్యంలో విజయవాడ శ్రీకర హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లు కె.అరుముగమ్, ఎస్. కె.మస్తాన్,ఎస్. ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 14 మేకలు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాదయాడ్ల లంక గ్రామంలో వీధి కుక్కల దాడిలో 14 మేకలు మతి చెందాయి. గురువారం లంక భూముల్లో మేత కోసం వెళ్ళిన మేకలను వీధి కుక్కలు వెంటాడి చంపాయి. గత రెండు రోజుల్లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి మైలా వీరరాజు, పే మ్మాడి నాంచారయ్య కొనాలి తాతయ్యలకు చెందిన 14 మేకలను చంపినట్లు బాధితులు తెలిపారు. అవనిగడ్డ పరిసర ప్రాంతాల నుండి పంచాయతీ సిబ్బంది కొన్ని వీధి కుక్కలను బంధించి వాటిని ఎడ్ల లంక గ్రామ సమీపం లంకల్లో వదిలివేయడంతో అవి తమ మేకలపై దాడి చేసి చంపుతున్నట్లు మేకల కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని ఈ కుక్కలు నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఏదైనా న్యాయం చేయాలంటూ బాధితులు కోరుతున్నారు.

బిజెపి విధానాలపై కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి-వత్సవాయి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి గురువారం మండలంలోని సింగవరం, చిట్యాల గ్రామ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు కరిసే రత్నబాబు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు.

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక అయ్యప్ప నగర్, తైదుపాడు రోడ్డు, టిఆర్ నగర్, మార్కెట్ యార్డ్, గణపవరం, వెల్వడం గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ

వత్సవాయిలో...

చేశారు. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ, అమిత్షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి ప్రజల మధ్య

మైలవరంలో...

మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సిహెచ్ సుధాకర్, షేక్ మెహబూబీ, కత్తి చరణ్, పూర్ణ, నాని తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు నాగార్జున విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శేషగిరిరావు గురువారం తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో ప్రతిగడప భానుసాయిరాజు 461 మార్కులు సాధించి తిరువూరు పట్టణ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఆళ్ల సాయి సుప్రీయ, ఎస్.తన్మయ్, వి.మహాలక్ష్మీ శ్రీమన్నారాయణ, అల్లడి ఉపేంద్ర 460 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారని చెప్పారు. బైపిసిలో కంచపోగు శ్రావణి 430 మార్కులు సాధించినట్లు తెలిపారు. 91 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారని ఆయన తెలిపారు. రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో కుక్కపల్లి సాయి విశ్వంత్, గుమ్మా లక్ష్మిసింధూర 985, బైపిసిలో అమర్లపూడి స్నేహలత 985, సిఇసి షేక్ ఖధీరున్ 940 మార్కులు సాధించి టౌన్ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. 45 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వేమూరి నాగేశ్వరరావు, చైర్మన్ గిరిశాల హనుమంతరావు, డైరెక్టర్లు తూముల సూరిబాబు, కాటంనేని నరసింహారావు అభినందించారు.



30న సీనియర్ ఓపెన్ చెస్ టోర్నీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన పోరంకిలోని గ్రీన్ స్కూల్ నందు జిల్లా సీనియర్ ఓపెన్ చెస్ సెలక్షన్స్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ యన్.యం.ఫణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈటోర్నమెంట్‌లో ఎంపికైన మొదటి నలుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని తెలిపారు. మే 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు తిరుపతిలో రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ జరుగుతుందని ఈటోర్నమెంట్‌లో కృష్ణాజిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. అలాగే ఈటోర్నమెంట్‌లో అండర్ -7, 9, 11, 13, 15 కేటగిరిలో విజయం సాధించిన మొదటి ఇద్దరు బాల, బాలికలకు ప్రత్యేక బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే వారు ఆదివారం ఉదయం 8.30 గంటల కల్లా తమ సొంత చెస్ బోర్డు తీసుకుని రావాలన్నారు. ఇతర వివరాలకు 9700 775 220 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

'కొహన్స్' సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రముఖ ఫార్మ కంపెనీ కొహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ వారి సేవలు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో కనెక్ట్ టు ఆంధ్ర ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కొహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ వారి సహకారంతో రూ.34 లక్షలు విలువ చేసే వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఇదే ప్రభుత్వ ఆసుపత్రికి కోటి రూపాయలతో జిల్లాలో ఎక్కడా లేని విధంగా డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కొహన్స్ వారి సహకారంతో ఈ సుపత్రిలో పది అల్ట్రా సౌండ్ సిస్టం, మొబైల్, రే మిషన్, అనెస్తిషియ స్టేషన్, రెండు ఈసీజీ మిషన్లు సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కనెక్ట్ టు ఆంధ్ర సీఈవో కోట్ల శివశంకరరావు, కొహన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ బాబుప్రసాద్ రాజారావు, రవికుమార్, హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆళ్ల హరీష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'శారద' విజయకేతనం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మొగల్‌రాజపురంలోని శారద విద్యా సంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని శారద విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు అన్నారు. మొగల్‌రాజపురంలోని సంస్థ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపిసి విద్యార్థులు అర్తికాసింగ్ 465, టి.లక్ష్మీ తేజస్విని 464, డి.మనస్విని 464, కె.శ్రీహిత మనోజ్ఞ 464, కె.ఐశ్వర్య 464 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో ఆర్.సింధుశ్రీ 435 , ఎ.మధు మేఘన 434, ఎం.లావణ్య 434 మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జూనియర్ బైపిసిలో 430 మార్కులకుపైగా సాధించిన వారు 15 మంది, జూనియర్ ఎంపిసిలో 460 మార్కులకుపైగా 50 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో ఎస్.వర్షిత 990, పి.వర్ణిక 989, ఈ.యష్మిత 986, ఎం.కోమలి ప్రియ 986 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ బైపిసి విభాగంలో బి.యశస్విని 984, పి.లేఖ్యా సాయిశ్రీ 983, జె.రాజేశ్వరని ప్రవల్లిక 981, వై.శ్రీహిత 980 మార్కులు సాధించినట్లు తెలిపారు. శారద విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ చక్కని ప్రణాళికతో ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతోనే విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. కళాశాల జనరల్ మేనేజర్ జి.వి.రావు మాట్లాడుతూ పరీక్షలపై భయం పోగొట్టేందుకు వారాంతపు, మాసాంతపు పరీక్షలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులందరికీ స్టడీ అవర్స్ నిర్వహించి సబ్జెక్టులపై అనుమానాలను ఆయా సబ్జెక్టు అధ్యాపకులతో నివృత్తి చేస్తున్నామని తెలిపారు.

వర్షిత

అర్తిక

సింధుశ్రీ

వర్ణిక

జడ్‌పి పాఠశాలలకు వాచ్‌మెన్ల నియామకం

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాత్రి కాపలాదారులను ప్రభుత్వం నియమిస్తున్నట్లు గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ గురువారం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు. కనుమూరు, సత్యాలపాడు, పెనుగొలను, ఆర్లపాడు, ఊటుకూరు, నెమలి తునికిపాడు, గంపలగూడెం, పాఠశాలలకు నియమిస్తుండగా, నెలకు గౌరవ వేతనం రూ.6 వేలు అందజేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల నిబంధనల మేరకు ఈ నియామకాలు జరుగుతాయని నాయక్ వివరించారు. ఇదిలా ఉంటే గతంలో గంపలగూడెం, సత్యలపాడు, ఊటుకూరులలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ల పళ్ళు దఫాలుగా అపహరణకు గురయినాయి. వీటిపై కేసులు నమోదు చేసినప్పటికీ ఫలితం దొరకలేదు. నూతనంగా చేపడుతున్న ఈ నియామకాలతో పాఠశాలల్లో ఉన్న నాడు-నేడు పనులకు చెందిన మెటీరియల్ మరియు విలువైన వస్తువులకు రక్షణ లభిస్తుంది.

సహకార సంఘాల సందర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

చిల్లకల్లు క్లస్టర్ పరిధిలోని వేదాద్రి, బండిపాలెం గ్రామాల్లోని పాల సహకార సంఘాలను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పాల ఉత్పత్తిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాద్రి పాలకేంద్రం అధ్యక్షులు పసుమర్తి యాదగిరిరావు, బండిపాలెం అధ్యక్షులు అడుసుమల్లి కృష్ణకుమారి పాల్గొన్నారు.

విశ్వభారతి శ్రీలక్ష్య విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విశ్వభారతి శ్రీ లక్ష్య విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో టౌన్ ఫస్ట్ సాధించిన సందర్భంగా పట్టణంలోని ఉదయభాను స్వగహంలో విద్యార్థులను విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అభినందించారు. ఈ సందర్భంగా విమలాభాను మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ బైపీసీలో మహమ్మద్ హిబా అఫాఫ్ 435, సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో కె.సాల్మన్‌రాజు 987, జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో నిత్యశ్రీ 464/ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశేఖర్, కె.కిషోర్‌కుమార్, జి.నారాయణరావు, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు ప్రభుత్వ కళాశాల విజయఢంకా

ప్రజాశక్తి-తిరువూరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయఢంకా మోగించారని ప్రిన్సిపల్ తెలిపారు. రెండో సంవత్సరం ఫిషరీస్ విభాగంలో జి.సాయికృష్ణసాగర్ 941, షేక్ సన 935, హెచ్ఇసిలో ఆదురి స్వప్న 917, పి.కార్తీక్ 842, సిఎస్ఇలో బి.ఠాగూర్ 882, సిఇసిలో ఎస్.కె.పర్వీన్ బేగం 881, ఓఎలో ఎం.గోపిరాణి 878, ఏఇటిలో కె.రమాకాంత్ 842, ఎంపిసిలో ఎం.సాయిమణికంఠ 813 మార్కులు సాధించారని చెప్పారు. మొదటి సంవత్సరం ఫిషరీస్ విభాగంలో బి.విజయలక్ష్మి 476, సిఎస్ఇలో ఎం.స్పందన 454, కె. దేవమని 450, ఓఎలో ఎం.శ్రావణి 436, ఏఇటిలో ఎం.అవినాష్ 422 మార్కులు సాధించినట్లు తెలిపారు.

స్వప్న

మోడరన్ అకాడమీ విజయపరంపర

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఇంటర్మీడియన్ పరీక్షా ఫలితాల్లో మోడరన్ అకాడమి విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారని మోడరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.సునీల్‌చంద్ తెలిపారు. మొగల్‌రాజపురంలోని మోడరన్ జూనియర్ కళాశాలలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంఇసిలో సిహెచ్.సంజన 489, ఎ.మిశ్రీత, జి.వి.ఎ. శ్రీవాత్సవ్ 484 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 88.7 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంఇసి విభాగంలో పి.సాయి ఫణీంద్ర 976, ఎస్.శ్రావణి 975, కె.వెంకట విష్ణు ప్రియ 965, పి.దీపికా 964, ఎస్.శ్రీదేవి 960 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 94.2 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులలో 41 శాతం మందికి 900కి పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులలో అధిక శాతంలో మోడరన్ అకాడమి విద్యార్థులకు 99 మార్కులు రావడం రాష్ట్రంలోనే అగ్రస్థానమన్నారు. మ్యాథమేటిక్స్‌లో 100కు 100 మార్కులు సాధించి తమ విద్యార్థులు రికార్డు సాధించారన్నారు. సివిక్స్‌లో కూడా మోడరన్ అకాడమి విద్యార్థులు 97 మార్కులు సాధించి అద్భుతంగా రాణించారన్నారు. 37 సంవత్సరాలుగా విద్యావేత్త సుంకర పాపారావు ఆధ్వర్యంలో కామర్స్ విద్యారంగంలో అసాధారణమైన ఫలితాలు సాధిస్తున్న మోడరన్ అకాడమి విద్యా సంస్థ వరుసగా విజయపరంపర కొనసాగిస్తుందన్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

సంజన

ఫణీంద్ర

మిశ్రీత

శ్రావణి

శ్రీవాత్సవ

వెంకట విష్ణు

దీపిక

దేవిశ్రీ

కార్మిక, కర్షకులకు మోడీ తీరని అన్యాయం

- తొమ్మిదేళ్ల మోడీ పాలనలో అంబానీ, అదానీలకే మంచిరోజులు
- సిపిఎం, సిపిఐ ప్రచార భేరీలో నాయకులు

చల్లపల్లిలో...

ఘంటసాలలో..

పమిడిముక్కలలో..

ప్రజాశక్తి-మోపిదేవి : పేదలపై భారాలు మోపుతూ..దేశ సంపదను మోదీ కార్పొరేట్లకు కట్టబెడుతున్నారనీ తొమ్మిదేళ్ల మోదీ పాలన అంబానీ..ఆదానీలకే మంచిరోజులను తెచ్చిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సీపీఐ జిల్లా నాయకులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ తెలిపారు. బిజెపిని సాగనంపుదాం... దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేపట్టిన ప్రచార భేరి గురువారం చల్లపల్లి చేరింది. చల్లపల్లి ప్రధానసెంటర్లో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు.. సిపిఐ నాయకులు..రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. ప్రజలందరికీ మంచి చేస్తానని.. మంచి రోజులు తీసుకువస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రజలను వంచించారని తెలిపారు. సామాన్య మధ్యతరగతిలకు భారంగా మారేలా ధరల పెరుగుదల ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు గ్యాస్ ధరలు ఇలా అన్ని ధరలు పెరిగిపో యాయని రూ.430 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.1150 పెట్టి కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దేశంలో రైతాంగం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటోందనీ..రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక..కర్షక వర్గాలకు మోదీ తీరని అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు వూడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల కార్యదర్సులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, బండి అదిశేషు, సీఐటీయు నాయకులు ఎండీ. కరీముల్లా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఆయా పార్టీల నేతలు మల్లుపెద్ది బోసు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఉభయ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేపట్టిన ప్రచార భేరి లో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ప్రచార బేరి మొదటిరోజు గురువారం ఘంటసాలలో నిర్వహించారు. ఘంటసాల ప్రధాన సెంటర్లో జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. ప్రజలందరికీ మంచి చేస్తానని, మంచి రోజులు తీసుకువస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రజలను వంచించారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనీ.. మహిళలకు. .మైనార్టీలకు.. దళితులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్టు నేతలు అడ్డా ప్రసాద్, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, ఎండీ కరీముల్లా, బండే ఆదిశేషు, మల్లుపెద్ది బోసు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కంకిపాడు :ఉప్పులూరు గ్రామంలో సీపీఎం కార్యాలయంవద్ద ప్రచార భేరి సభ సీపీఎం మండల కమిటీ సభ్యులు మంచాల. చంటిబాబు అధ్యక్షతన జరిగింది. ఈసభలో సీపీఎం, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్ళం. వెంకటేశ్వరావు, వెలగపూడి. ఆజాద్‌లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు. అని మోడీ, అమిత్ షా నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేషచిచ్చు రాజేస్తుందని అన్నారు.అలాగే మరోవైపు అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపాదను దోచిపెడుతున్నదని, ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణిచివేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాడుమండల నాయకులు పోతురాజు నాగేశ్వరావు, సీపీఎం మండల కార్యదర్శి తాడంకి. నరేష్, మండల కమిటీ సభ్యులు చిక్కవరపు శ్రీహరి, వక్కల గడ్డ శివశంకర్, జె.రవి. ఉప్పులూరు శాఖ కార్యదర్శి కలపాల మురళి సీనియర్ నాయకులు చి క్కవరపు రెడ్డియ్య, పార్టీ నాయకులు సత్యం, నాగేశ్వరరావు,టి. దివ్య ప్రశాంతి పాల్గొన్నారు

పెడన, కప్పలదొడ్డి లో సిపిఐ, సిపిఎం ప్రచార భేరి

ప్రజాశక్తి-పెడన : పెడన నియోజకవర్గ పరిధిలోని కప్పలదొడ్డి గ్రామంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రదర్శన నిర్వమించి బహిరంగ సభ నిర్వహించారు. అలాగే పెడన పట్టణంలో 23,22 వార్డులో ప్రచార బేరి వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు గోరు రాజు, పంచల రామనరసింహారావు వుట్ల పేరయ్య లింగం,సిపిఐ నాయకులు తుమ్మ కొండయ్య విఘ్నేశ్వరరావ్ రావూరి భాస్కర తదితరులు పాల్గొన్నారు.పేరిశెట్టి ఉమాకాంతం సిపిఎం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నరసింహారావు,సజ్జ నాగేశ్వరరావు,గోరు రాజు,సజ్జ మూర్తి రాజు,పంచల రామ నరసింహారావు, వాసా గంగాధర్ రావు పేరిశెట్టి విశ్వనాథం, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార బేరీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నారాయణపురంలో మూడవరోజు గురువారం ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మతోన్మాద నిరంకుశ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలందరూ ఐక్యంగా ప్రజలపై పడే భారాలకు వ్యతిరేకంగా పోరాటాలలో కలిసి రావాలని, వామపక్షాలు చేస్తున్న ఉద్యమానికి ఊపిరి అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంకు వ్యతిరేకంగా మాట్లాడితే వారిని జైల్లో వేసే పరిస్థితి, ప్రజలపై అధిక భారాలు, కార్మిక చట్టాల కుదింపు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాల్ని అనుసరిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని దీనికి కార్మికులందరూ కలిసి రావాలని ఆయన కోరారు. సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంకు వచ్చి 9 సంవత్సరాల ఈ కాలంలో ప్రజలపై నోట్ల రద్దు విషయంలో, ప్రజలపై జిఎస్టి అధిక భారాలు వేసి ప్రజల నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని, ఈ రాష్ట్రంలో అధికార పార్టీ గానీ, ప్రతిపక్ష పార్టీ గానీ ప్రజలపై వేసే బారాలకి వ్యతిరేకంగా ప్రశ్నించిన పరిస్థితి కావున వామపక్షాలు చేస్తున్నా ఈ ఉద్యమానికి ప్రజలు సహకరించాలని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సీనియర్ నాయకులు కె. శర్మ, కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, ఎండి యూనస్ ,ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి. నాగయ్య, ఐద్వా మచిలీపట్నం నాయకురాలు టీ చాందిని, సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, వై ఈశ్వరరావు, మహిళా సమితి జిల్లా నాయకులు బడుగు రత్నకుమారి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేదలపై పెనుబారం మోపిందని, కార్పొరేటివ్ సంస్థలు అదాని గుజరాత్ సంస్థలకు కొమ్ము కాస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రఘు అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని వీరింకలాగు సెంటర్ వద్ద ప్రచార బేరి సభలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలో మత రాజకీయాలు చేస్తూ గొడవలు సష్టిస్తోందన్నారు. గతంలో 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 1200 పైగా పెరిగిందని, గతంలో పెట్రోల్ ధర 70 రూపాయలు ఉంటే 110 రూపాయలు పైగా పెరిగిందని ఈ పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల సిపిఎం నాయకులు రాజులపాటి రామాంజనేయులు, కొల్లి వెంకటరామయ్య, రామారావు, పద్మారావు, కోసూరు శివ, నాగేంద్ర పాల్గొన్నారు.

పెడనలో...

మచిలీపట్నంలో...(కల్టెక్టరేట్)

కంకిపాడులో...

మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల వర్షాల సందర్భంగా పిడుగుపాటు కారణంగా మతి చెందిన వారి కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు. పిడుగుపాటుకు గుర్రె రామచంద్రాపురంలో మతి చెందిన రైతు మత్తి వెంకట్రామయ్య కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పిడుగుపాటు వంటి వైపరీత్యాల కారణంగా ఓ కుటుంబం తమ పెద్దదిక్కును కోల్పోతే వారి కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు యా సం చిట్టిబాబు బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు

9 నుండి హనుమాన్ జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మే నెల 9 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు హనుమజ్జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ నెరుసు భూషణం గురువారం తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ప్రచార పోస్టర్లు, బుక్లెట్ లను, కరపత్రాలను గురువారం సాయంత్రం దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనక దుర్గా ప్రసాద్, దేవాలయ చైర్మెన్ నెరుసు భూషణం, సుంకర సుభాష్ చంద్రబోస్ , ఆవిష్కరించారు. ముందుగా హనుమాన్ దేవాలయం ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు, శంగారం వెంకట శేష రామానుజ చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ భూషణం మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా జరిగిన ఉత్సవాలకు ధీటుగా ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు వివిధ సాంసతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 14 వ తేదీ సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు చైర్మెన్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవాలయ కూచిపూడి శ్రీనివాస్,బోయపాటి పూర్ణ చంద్రరావు, కొండేటి కనక దుర్గారావు, చిన్నాల నాగేశ్వరరావు, తాడి రంగారావు, మేడేపూడి రామమోహనరావు, అడుసుమిల్లి రామమోహన్ రావు, సవలాపరపు సీతారామయ్య, దేవసహాయం పాల్గొన్నారు.

సరిత సజ్జకు ఎఎన్‌యు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు పర్యావరణ శాస్త్రాల విభాగంలో పరిశోధనా స్కాలర్, సీనియర్ పర్యావరణ నిపుణురాలు సరిత సజ్జకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆమె కష్ణాజిల్లా పెడన మండలంలో భూమి, ఉపరితల నీటి కాలుష్యం, వ్యవసాయ నేలల్లో హెవీ మెటల్ కాన్సంట్రేషన్ ఫిజికో-కెమికల్ క్యారెక్టర్ సిటిక్స్‌పై పిహెచ్‌డి చేశారు. విభాగాధిపతి డాక్టర్ పి.బ్రహ్మాజీ రావు పర్యవేక్షణలో ఆమె పిహెచ్‌డి పూర్తి చేశారు.

రామనపూడిలో జగనన్న హౌసింగ్ లేఔట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ కె చైతన్య

జగనన్న హౌసింగ్ లేఅవుట్ల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ మండల పరిధిలోని మల్లాయిపాలెం, రామన్నపూడి జగనన్న హౌసింగ్ లేఔట్ ను డిప్యూటీ కలెక్టర్ కె.చైతన్య క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా లేఔట్ లోని మౌలిక వసతులను అలాగే గహ నిర్మాణ పురోగతి పెంచేందుకై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రామోజీ నాయక్, ఇన్చార్జి హౌసింగ్ ఏ.ఈ డి.పథ్వి, పంచాయతీ కార్యదర్శి ఆర్ వి కష్ణా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.సతీష్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : ఉంగుటూరు మండలం తెలప్రోలు లో గురువారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవి లో ప్రజలకు మంచి నీరు అందించాలని చెప్పారు. మొదటి రోజున మజ్జిగ ఇచ్చారు. వైసీపీ నాయకులు శంకర్ రెడ్డి, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

విపక్ష సభ్యుల సస్పెన్షన్ మధ్య
వైసిపి ఆఫీసుకు కార్మిక శాఖ స్థలం కేటాయింపు

విపక్ష టిడిపి, సిపిఎం సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. విపక్షాల అభ్యంతరాలను, నిరసనలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. ఈ క్రమంలోనే అధికార పార్టీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణుకు, విపక్ష టిడిపి, సిపిఎం సభ్యులకు మధ్య మాటల యుద్ధం నడిచింది. కార్మిక శాఖ స్థలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే అది అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, కానీ అధికారం చేతిలో ఉందని, ఏకంగా మూడు దశాబ్దాలకుపైగా అధికార పార్టీ కార్యాలయానికి లీజుకు ధారాదత్తం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు నెల్లిబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబు పేర్కొన్నారు. టిడిపి, సిపిఎం సవరణ తీర్మానం, డీసెంట్ నోట్‌లను మేయర్‌కు అందజేసినా వాటిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు. దీనిపై ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ టిడిపి, సిపిఎం సభ్యులపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం రెవెన్యూ స్థలంలో లేదా అని ఎంఎల్‌ఎ ప్రశ్నించారు. దీంతో విపక్ష సభ్యులు నిరసన తెలిపారు. విపక్ష సభ్యులను సస్పెండ్ చేయాలని ఎంఎల్‌ఎ విష్ణు, అధికార వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ కోరడంతో బాలస్వామి, సత్యబాబును మేయర్ సస్పెండ్ చేశారు. మార్షల్స్ సాయంతో బలవంతంగా బయటకు గెటించారు. దీనికి నిరసనగా మిగిలిన టిడిపి సభ్యులు సైతం కౌన్సిల్ నుంచి వాకౌట్ చేశారు. దీంతో అజెండాలోని 15వ అంశం నుంచి 71వ అంశం వరకు అధికారపక్షం ఏకపక్షంగా ఆమోదించుకుంది. వైసిపి ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ కౌన్సిల్ హాలు ఆవరణలోనే టిడిపి, సిపిఎం సభ్యులు మధ్యాహ్నం 2.30 గంటల వరకు (భోజనం సమయం వరకు) నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. సమావేశం ముగిసేంత వరకూ నిరసన వ్యక్తం చేశారు. నగరంలో పని చేస్తున్న 3,478 మంది ఆప్కాస్ కార్మికులకు కనీసం ఆదివారం పూర్తి స్థాయి సెలవు ఇవ్వడంలేదని, హెల్త్ అలవెన్స్, ఎరియర్స్ పెండింగ్‌లో ఉన్నా పట్టించుకోవడం లేదని, దీంతో కార్మికులు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం, టిడిపి ఫ్లోర్‌లీడర్లు సత్యబాబు, బాలస్వామి పేర్కొన్నారు. కార్మికుల వేతనాలకు సంబంధించిన అంశం చర్చకు వచ్చిన సందర్భంలో డివిజన్లలో కార్మికుల సంఖ్య తక్కువుగా ఉందని, దీంతో పారిశుధ్య నిర్వహణ ఇబ్బందిగా ఉందని, ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదని విపక్ష సభ్యులతోపాటు అధికారపక్ష సభ్యులు సైతం ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమాధానమిస్తూ 120 మంది కార్మికులను తీసుకోవడానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందన్నారు. మరో 170 మందికి సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. నిధుల సమస్య కారణంగా విద్యాధరపురం లేబర్ కాలనీలోని ఇండోర్ అండ్ అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధికి అయ్యే రూ.14 కోట్ల అంచనా వ్యయంలో రూ.6 కోట్లు విఎంసి సాధారణ నిధుల నుంచి కాకుండా శాప్ భరించేటట్లు విఎంసి నిర్ణయం తీసుకోవాలని టిడిపి, సిపిఎం సభ్యులు పట్టుబట్టారు. అయితే దీనికి సాధారణ నిధులు కేటాయిస్తూ అధికారపక్షం తీర్మానించింది.

ప్రజలు నిలదీసే పరిస్థితి వచ్చింది

మండిపట్టారు. ఏడాదిన్నర నుంచి పెండింగ్‌లో ఉన్న 14వ డివిజన్లోని పుట్ట రోడ్డు పనుల అంశంపై సర్కిల్-3 ఇఇ చంద్రశేఖర్‌పై మేయర్ రుసరుసలాడారు. దీంతోపాటు అంబేద్కర్ నగర్లో వాటర్ పైప్‌లైన్ వేసి ఏళ్లు గడుస్తున్నా నేటికి పూడ్చలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఇంజినీరింగ్ అధికారుల్లో ఎటువంటి చలనం ఉండటం లేదని స్థానిక కార్పొరేటర్ చింతల సాంబశివరావు తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. కళావిహీనంగా ఉన్న పార్కులను పట్టించుకోవడం లేదన్నారు. ఇవే అంశాలను సెల్ఫీ దిగి ఫేస్‌బుక్‌ల్లో పెట్టి స్థానిక టిడిపి ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్‌రావు విస్తృత ప్రచారం చేసుకుంటున్నారని, ఇటువంటి అవకాశం మనం ఎందుకివ్వాలని మేయర్ ఎదుట కార్పొరేటర్ చింతల వాపోయారు. ఇదే డివిజన్లో రూ.98 లక్షల అంచనా విలువ కలిగిన ఓ రోడ్డు పనులు చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టరూ ముందుకు రావడం లేదని ఇఇ చంద్రశేఖర్ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డును బిట్లుబిట్లుగా వేసే ఆలోచన చేయాలని మేయర్ సూచించారు. 8వ లైన్ గుంట సిసి డ్రైన్ కనెక్షన్ పని, గ్రంథాలయం రోడ్డులోని వాటర్ పైప్‌లైన్‌తోపాటు రోడ్డు పనులకు మూడో వేసవి వచ్చినా అతీగతీ లేకుండా పోయిందన్నారు. తక్షణమే ఆ పనులను ప్రారంభించకపోతే సర్కిల్-1 కార్యాలయం ముందు ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతానని 34వ డివిజన్ సీనియర్ కార్పొరేటర్ బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల హెచ్చరించారు. ఓల్డ్, న్యూ ఆర్‌ఆర్‌పేట ప్రాంతాల ప్రజలు మంచినీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. పైప్‌లైన్లో మురుగునీరు చేరి, దుర్వాసన వస్తోందని, ప్రజలు ఆ నీటినే తాగుతూ అనారోగ్యం పాలవుతున్నారని 56వ డివిజన్ కార్పొరేటర్ యలకల చలపతిరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి సమస్యపై రెండేళ్ల నుండి ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్నా ఫలితంలేదన్నారు. తమను ప్రజలు నిలదీస్తుంటే సమాధానం చెప్పలేక మొహం చాటేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చీఫ్ ఇంజినీర్‌కు పలుసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. కృష్ణానది పక్కనే తన డివిజన్ ఉన్నా రెండు రోజులకొకసారి అరగంట సేపు మంచినీరు ఇవ్వలేని దుస్థితి నెలకొందని, 8 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ వేసి అమృత్ స్కీమ్ కింద 24/7 మంచినీరు ఎలా ఇస్తారని కార్పొరేటర్ చలపతిరావు సిఇని ప్రశ్నించారు. కుక్కల బెడద తీవ్రంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, రెండు రోజుల నాడు అయోధ్యనగర్లో కుక్కలు దాడి చేయడంతో ఓ మహిళ తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చేరాల్సి వచ్చిందని కోఆప్షన్ సభ్యులు గుండె సుభాషిణి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ కుక్కల నివారణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారని విఎఎస్ డాక్టర్ ఎ.రవిచంద్‌ను నిలదీశారు. తానే స్వయంగా పలుసార్లు ఫోన్ చేసినా స్పందన ఉండటం లేదన్నారు. మాటలు కట్టిపెట్టి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోకపోతే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఎంఎల్‌ఎ హెచ్చరించారు.

డిగ్రీ కళాశాలకు కేటాయించాలని విపక్షాల ప్రదర్శన

చేబూని కౌన్సిల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు నెలిబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబు మీడియాతో మాట్లాడుతూ చెత్త పన్ను, డ్రైనేజి పన్ను, ఆస్తి పన్ను, ఇతర పన్నుల భారాలు తగ్గించాలని, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల స్థలాలు, టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి, లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ సభ్యులు జాస్తి సాంబశివరావు, ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు, ముమ్మనేని వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పిఎఫ్ అధికారి గోపాలరావు

'కుశలవ'లో పిఎఫ్‌పై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : ఉమ్మడి కృష్ణాజిల్లా అడవినెక్కలంలోని కుశలవ ఇంటర్నేషనల్ కంపెనీలో గురువారం పిఎఫ్ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. "పిఎఫ్ మీ ముంగిట" కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని పిఎఫ్ కార్యాలయ అధికారి వై.గోపాలరావు (డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్) ఆధ్వర్యాన ఆ కంపెనీ ఆవరణలో సదరు కంపెనీ ప్రావిడెంట్ ఫండ్ సభ్యులు,పెన్షనర్లు, యాజమన్య ప్రతినిధులకు సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కృష్ణాజిల్లా నోడల్ అధికారి (జోనల్ అధికారి) పి.జవహర్ లాల్ పిఎఫ్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇపిఎఫ్ సేవలను ఆన్‌లైన్/ఉమాంగ్ యాప్ ద్వారా ఏ విధంగా పొందవచ్చు, ఆన్‌లైన్లో పిఎఫ్ మొత్తాలను ఎలా చూసుకోవచ్చో వివరించారు. అలాగే పిఎఫ్ నామినేషన్ ఆవస్యకత, సభ్యుడు సర్వీస్‌లో ఉండగా చనిపోతే అతని కుటుంబ సభ్యులు ఎఇపిఎఫ్ లింకెడ్ ఇన్సూరెన్స్ బెనిఫిట్‌కు ఏ విధంగా అర్హులవుతారు, ఎంత మొత్తం వస్తుందన్న విషయాలను సవివరంగా వివరించారు. ఈకార్యక్రమంలో కొండేపూడి శ్రీనివాసరావు, శివశంకర్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ హృదయ్ భవన్‌పై 'రాజకీయం'

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎల్‌ఎ వెలంపల్లి ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నదిపక్కనే నిర్మించిన పెద్ద భవనంలో ఉండొచ్చా... నిర్మల్ హృదయ్ భవన్ కాల్వ గట్టుపై ఉండకూడదా అంటూ ప్రశ్నించారు. అనాధలకు సేవ చేసే నిర్మల్ హృదయ్ లాంటి సంస్థపై బాలస్వామి ప్రశ్నించడమే తప్పు అంటూనే క్రైస్తువులంటేనే టిడిపికి ద్వేషమని మండిపడ్డారు. అనాధల కోసం పని చేసే నిర్మల్‌హృదయ్ భవన్ నిర్వాహకులకు సాయం చేయడాన్ని కూడా రాజకీయం చేయాలనుకోవడం తప్పని ఎంఎల్‌ఎ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీంతో టిడిపి ఫ్లోర్‌లీడర్‌తోపాటు ఆపార్టీ సీనియర్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, మిగిలిన కార్పొరేటర్లు ఒక్కసారిగా వెలంపల్లిపై విరుచుపడుతూ.... "మీ నాయకుడి మాదిరిగా ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా కాదు మా నాయకుడు.." అన్నారు. అంతటితో ఆగకుండా కోడి కత్తి కేసు దగ్గర నుంచి బాబాయి గొడ్డలి వేటు కేసు వరకు ఇలా అనేక కేసుల గురించి తాము మాట్లాడలేదే...అంటూనే జగన్ సిఎం కాకముందునుంచే అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నారని విమర్శించారు. అటు వెలంపల్లి, ఇటు టిడిపి కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం కౌన్సిల్‌లో దుమారం రేపాయి. విఎంసి విభాగాల్లో పని చేస్తున్న 760 మంది ఉద్యోగులకు చెందిన 20 శాతం చొప్పున సొమ్మును ప్రాన్ ఖాతాలో జమకాకపోవడంతో వారు వడ్డీ రూపంలో పెద్దఎత్తున నష్టపోవాల్సి వచ్చిందని, దీనికి బాధ్యులు ఎవరని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ప్రశ్నించారు. 19 ఏళ్ల నుంచి ఉద్యోగుల ప్రాన్ ఖాతాలో జమ కానందున పెద్ద మొత్తంలోనే ఉద్యోగులు నష్టపోయారని, అధికార వైసిపి దీనికి సమాధానం చెప్పాలని సత్యబాబు నిలదీశారు. ఆస్తి పన్నుతోపాటు ఖాళీ స్థలాల పన్ను కూడా అదనంగా చెల్లించాల్సి వస్తోందని, రెవెన్యూ రికార్డుల్లో దీనిని సరి చేయాలని టిడిపి సీనియర్ సభ్యులు ముమ్మనేని వెంకటప్రసాద్ కోరారు. కౌన్సిల్ సమావేశాల సందర్భంగా అవుతున్న భోజనాల ఖర్చుపై రగడ జరిగింది.

IN THE COURT OF THE II nd ADDL SR. CIVIL JUDGE AT VIJAYAWADA
IA No. 533/22 in IP NO. 120/2022

Between:-
Nukarapu Naga Sri ....Petitioher
And
Potluri Sobhan Babu & 8 others
..... Respondents

To,
Respondent 4 :Karimujji Venkata Lakshmi, W/o Naja Raju, Hindu, aged about 35 years, Finance Business, resident of D.No.2-214-3, Sundarampet, Velpuru, Kankipadu mandal, Krishna Disrict.
Respondent 5 : Kondapelli Hari, S/o Appanna, Hindu, aged about 33 years, Finance Business, resident of D.No.2- 214-3, Sundarampet, Velpuru, Kankipadu mandal, Krishna Disrict.
Respondent 6 : VinnaKonda Krishna Prasad, S/o Not known to the petitioner, Hindu, aged about 45 years, Finance Business, R/o Raghavulu Complex, Sundarampet, Velpuru, Kankipadu mandal, Krishna Disrict.

The Respondents 4,5,6 are year by called upon to appear in the above mentioned court on date- 03-05-2023 from 10:30am onwards either in person are through advocate to answer the above IP. referred to above

(By Order of The Hon'ble Court)
Adjournment Date: 03-05-2023.

G.Ravindra Prasad
Advocate
D.No:57-9-8,
Plot No:128, New Postal Colony
Patamata, Vijayawada.

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.A. No 196 /2022 In E.A. No 161 /2022 In E.A. No 17 /2022 In E.P.No.39/2018 in O.S. No.226/ 2016

Between:-
Devina Rama Rao,
.... Claim Petitioner/3rd Party
AND
(i) Madhu Venkata Amar Kumar,
... Respondent no.1 / D.H.R
(ii) Janyavula Phani Kumar,
....Respondent no.2 / J.D.R

To,
Address of the Respondent no.2/J.D.R
Janyavula Phani Kumar, S/o. Satyanarayana, R/o. near bose bomma centre, Yanamalakuduru, Vijayawada.

Notice by way of Paper Publication

The Claim Petitioner has to file the above referred numbered E.A., against you before the Hon'ble III Addl. Senior Civil Judge Court at Vijayawada to show cause to why the relief/s prayed' should not granted and you are required to file reply. If any in your defense and produce all the documents and affidavit, in your support in the said Hon'ble Court personally or through your duly authorized agent or legal practitioner and appear before the said Hon'ble Court on **01.05.2023 at about 10.30 A.M.**, failing which the above referred numbered E.A., shall be heard and decided in your absence.

(Note:- As per Orders of the Hon'ble Court)

Date:- 27.04.2023

V. Ratnakar,
Advocate,
Vijayawada-003
Cell No. 9849135012

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.A. No 195 /2022 In E.A. No 160 /2022 In E.A. No 16 /2022 In E.P.No.39/2018 in O.S. No.226/ 2016

Between:-
Devina Rama Rao
... Claim Petitioner/3rd Party
AND
(i) Madhu Venkata Amar Kumar,
.... Respondent no.1 / D.H.R
(ii) Janyavula Phani Kumar,
.... Respondent no.2 / J.D.R

To, Address of the Respondent no.2/J.D.R :
Janyavula Phani Kumar, S/o. Satyanarayana, R/o. near bose bomma centre, Yanamalakuduru, Vijayawada.

Notice by way of Paper Publication

The Claim Petitioner has to file the above referred numbered E.A., against you before the Hon'ble III Addl. Senior Civil Judge Court at Vijayawada to show cause to why the relief/s prayed 'should not granted and you are required to file reply. If any in your defense and produce all the documents and affidavit, in your support in the said Hon'ble Court personally or through your duly authorized agent or legal practitioner and appear before the said Hon'ble Court on **01.05.2023 at about 10.30 A.M.**, failing which the above referred numbered E.A., shall be heard and decided in your absence.

(Note:- As per Orders of the Hon'ble Court)

Date:- 27.04.2023

V. Ratnakar,
Advocate,
Vijayawada-003
Cell No. 9849135012

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా Vijayawada MAHILA Sessions Court S.C NO:41/2021 ,CR.no 46/2012 U/S 376 r/w 511 IPC కేసులో Non Bailable Warrant ముద్దాయి అయిన Padichintala yesu dasu S/O Raju, Age /33, cast/Madiga, Ram Nagar, Gannavaram mandal, Krishna district అను అతను కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు .అతని పై Vijayawada MAHILA Sessions Court ప్రకటించబడిన నేరస్తుడిగా పరిగణించి ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచమని ఆదేశించినది.కావున ఈ పేపర్ ప్రకటన వెలువడిన 30 (నెల) రోజుల లోపు Vijayawada MAHILA Sessions Court లో గానీ గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో గానీ లొంగిపోవలసినదిగా తెలియజేయడమైనది. లేనియెడల Sec 23 Cr.PC ప్రకారం కోర్టు వారు ముద్దాయి ఆస్తిని జప్తు చేయుదురు. ప్రకటించబడిన నేరస్తుడైన Padichintala yesu dasu ఆచూకీ తెలిసిన వారు కృష్ణా జిల్లా గన్నవరం పోలీస్ స్టేషన్ వారికి తెలియజేయవలెను.

ఇట్లు
స్టేషన్ హౌస్ ఆఫీసర్
గన్నవరం పోలీస్ స్టేషన్
కృష్ణాజిల్లా
పి.కనకరావు, సి.ఐ.
ఫోన్ : 9440627041

ప్రకటన
మహారాజశ్రీ మొదటి అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ.
ఇ.పి. నెం. 130/2020
ఇన్ ఓ.యస్.నెం. 1601/2012

బిట్వీన్ :
యేల్పూరి రమాదేవి .... డిహెచ్‌ఆర్
మరియు
అద్దంకి వెంకట రామారావు .... జెడిఆర్
జెడిఆర్ అడ్రస్సు :
అద్దంకి వెంకట రామారావు, తండ్రి : లేటు వెంకయ్య, డోర్ నెం. 11-28-1/22, గంగానమ్మ గుడివీధి, విజయవాడ - 520001.

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్ హాజరు నిమిత్తం ది. 11-05-2023న వాయిదా అయివున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు అభ్యంతరాలు వున్నయెడల ఆ రోజు ఉదయం 10-30 .లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేని యెడల ఈ దావాను మీ పరోక్షంగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)
వాయిదాతేది: 11-05-2023

చొక్కర దుర్గాప్రసాదరావు,
న్యాయవాది
డోర్ నెం. 6-10-19,
పిల్లా కనకయ్యవీది, కొత్తపేట,
విజయవాడ-520001.
సెల్ నెం. 9347369307

విజయవాడ
ది.24-4-2023

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ.
ఓ.యస్.నెం. 1745/2021

Between
(1) New India Assurance Company Ltd., rep by its Manager,
(2) M/s Abdul Maten Eqq Merchant, rep by its Power of Auterny Holder First Plaintiff
...;Plaintiff
And
Dondapati Rambabu ... Defendant
To,
Dondapati Rambabu, S/o D.SubbaRao, D.No. 4-163, Poranki - 521 137.
Penamaluru Mandal, Krishna District.

పై నెంబరు దావాలో ప్రతివాదికి substitute service ద్వారా దావా సమన్లు జారీ చేయగలందులకు పై కోర్టువారు ది. 19-6-2023నకు వాయిదా వేసినారు. కావున మీరుగాని, మీ అనుమతి పొందిన ప్లీడరుగారు గానీ ది. 19-6-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారు ఎదుట హాజరై దావాపై తమ ఆక్షేపణలు ఏమైనా వున్నచో కోర్టువారికి తెలియజేసు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు దావా తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయుచున్నాము.

(బై ఆర్డర్)

ఇట్లు
వి.వి.ఎస్.సాయిబాబు,
అడ్వకేట్, కృష్ణలంక,
విజయవాడ-520013.

విజయవాడ
ది.24-4-2023

రక్తహీనత రహిత జిల్లాగా మారుద్దాం

- కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : విద్య, వైద్య శాఖాధికారులు సమన్వయ కృషితో కృష్ణాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చడానికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా గురువారం ఆయన స్పందన సమావేశపు మందిరంలో ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలతో సమావేశమై పిల్లలలో రక్తహీనత నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారన్నారు. టీచర్లు, ఏఎన్ఎంలు రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రక్తహీనత వల్ల కలిగే దుష్ఫలితాలను పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. సరఫరా చేస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ఏఎన్ఎంల ముందే పిల్లలకు వేయించేలా చూడాలని వారికి సూచించారు. రక్తహీనత వల్ల పిల్లల్లో మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లోపిస్తుందని, తద్వారా చదువు మీద దృష్టి పెట్టలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మైల్డ్, మోడరేట్, సివియర్ లక్షణాలు ఉన్న వారికి మధ్యాహ్నం భోజనం తరువాత మాత్రలను వారిచేత మింగించాలని టీచర్లకు సూచించారు. కేవలం గురువారం మాత్రమే కాకుండా ప్రతి రోజూ పాఠశాలలకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను సరఫరా చేసే విధంగా వైద్యశాఖాధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా, జిల్లా వైద్యశాఖాధికారిణి డా.జి.గీతాబాయి, వైద్యులు, టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ఇంటర్ ఫలితాలలో ఎస్‌విఎల్ ప్రభంజనం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వం బుధవారం సాయంత్రం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అవనిగడ్డ ఎస్వీఎల్ కాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు ఈ మేరకు గురువారం ఫలితాల వివరాలను విలేకరులకు చెప్పారు. సెకండియర్లో 417 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 401 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 96 శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అదే విధంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 377 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాక అందులో 330 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థి తక్కెళ్ళ శ్వేతశ్రీ 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా బండ్రెడ్డి హిందూజా 984 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. మొదటి ఇంటర్ ఫలితాలలో ఎంపీసీలు బుద్ధ శ్రీ వైష్ణవి 470 మార్కులకుగాను 454 మార్కులతో ప్రథమ స్థానం, గంటా రమ్య 454 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అవనిగడ్డ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించింది. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కు మూడో స్థానం రాగా మొదటి సంవత్సరం ఫలితాల్లో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ కళాశాల నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 153 మందికి 98 మంది ఉత్తీర్ణులయ్యారని 64.05 శాతం ఉత్తీర్ణత సాధించగా మొదటి సంవత్సరం విద్యార్థులు 132 మందికి గాను 65 మంది ఉత్తీర్ణులై 49.24 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెప్పారు. రెండో సంవత్సరం బైపీసీ విద్యార్థి కే మౌనిక 1000 మార్కులకు 963 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలవగా ఎంపీసీ విద్యార్థిని ఎస్ గాయత్రి 939 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు

గుడివాడ శ్రీచైతన్య కళాశాల విజయ దుందుభి

ప్రజాశక్తి-గుడివాడ : ఇంటర్మీట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమ సంవత్సరం 470 మార్కులకు 465 మార్కులతో గుడివాడ శ్రీచైతన్య విద్యార్థులు అత్యధిక మార్కులు సాంధించారనికళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వేణుగోపాలరావు అన్నారు. గురువారం స్థానిక పాత కరంట్ అఫీస్‌రోడ్డులోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ్మ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఏడాధి తమ కళాశాల 94శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయదుందుభి

ప్రజాశక్తి పెడన : పెడనలో శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ సైన్స్ విద్యార్థులు 58 శాతం, ఆర్ట్స్ విద్యార్థులు 60 శాతం ఉత్తీర్ణతతో 2023 లో ఉత్తమఫలితాలతో విజయదుంధుభి మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ కె సి యస్ వి రామారావు తెలిపారు. ఉత్తీర్ణత సాధనలో లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించిన 100 రోజుల ఉచిత మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందనీ, మునుముందు ఇదే స్ఫూర్తితో దాతలు తమ సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో నిదా తస్నీమ్ 956/1000, వీణం యుగంధర్ యం పి సి గ్రూపులో 899/1000, షేక్ బిఆయేషా సిఇసి గ్రూపులో 719/1000, ఫస్టియర్ యంపిసిలో పేరక సాయి హర్షిత434/470,బైపిసి లో వి ఝాన్సీ 279/440, సిఇసిలో 353/500 మార్కులతో టాపర్స్ గా నిలిచారన్నారు. అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ,సైదా ,రూపానాగశ్రీ ,శ్రీనుబాబు, వి నిరంజన్, రవికుమార్, రాజ్యలక్ష్మి, మధులత, దుర్గ ,రాజ్యలక్ష్మి, గిరి, ఆనంద్, గంగాధర్ పాల్గొన్నారు

మారుతీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని తమ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభకనపర్చారని మారుతీ కళాశాల ప్రిన్సిపాల్ జె.వి.యస్.యస్ మూర్తి అన్నారు. ఎంపీసీ గ్రూపు నందు తోట హేమ సాగర్ తం 976/1000 మార్కులు, కడవకొల్లు శతి 964/1000 మార్కులు సాధించిదన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 92శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు వెన్నా యస్వంత్ కళాశాలలో మొదటిస్థానం సాధించగా, కర్రా హారిక 411/470 మార్కులతో కళాశాలలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు.



సహకార బ్యాంకు నూతన భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చారని గుడివాడ నియోజకవర్గం శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ గుడ్లవల్లేరు బ్రాంచ్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నవరత్నాల పథకాల ద్వారా లబ్ధిదారులకు సంపూర్ణంగా అందించారని కావున రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని కోరారు. రాష్ట్రాన్ని రాజశేఖర్ రెడ్డి ఎంతగానో అభివృద్ధి చేస్తే దానిని విభజించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందని అన్నారు. కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు మాట్లాడుతూ కోఆపరేటివ్ సొసైటీల బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. దేశంలోనే ఐదు బ్యాంకులలో ఒకటో స్థానాన్ని కోపరేటివ్ బ్యాంక్ గుర్తింపు పొందిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు కొమ్మినేని రవిశంకర్, పడమట సుజాత, నల్లబోతు కోటి సూర్య ప్రకాష్ రావు, ఓకే రాణి, బ్యాంక్ మేనేజర్ గరిమెళ్ళ మల్లేశ్వరి, మండల వైసిపి అధ్యక్షులు సాయిన రవికుమార్, గుడివాడఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-పెదపారుపూడి : ప్రజాభివృద్ధి సంక్షేమ పథకాలతోనే సాధ్యమని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ, పెద్దగూడెంలో ఆ గ్రామ సర్పంచి అప్పికట్ల ఆశాజ్యోతి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా మా నమ్మకం నీవే జగన్ స్టిక్కర్ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇంటి తలుపులకు అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు మండవ దేదీప్య, పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, తహసిల్దార్ వరికూటి నాగభూషణం, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, ఎంపీటీసీలు వేమూరి మోహన్, జాజుల శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

ప్రమాదకరంగా కాల్వలో ఈత

- పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం దావాజీగూడెం ఏలూరు కాలం వద్ద, గురువారం గ్రామానికి చెందిన సుమారు పదిమంది పిల్లలు, పూర్తిస్థాయిలో ప్రవహిస్తున్న ఏలూరు కాలువలో పిల్లలు దూకటం, ఆటలాడటం అటువైపు వెళుతున్న గన్నవరం సిఐ పి. కనకారావు గమనించి, వెంటనే అక్కడ ఆగి పొంచిఉన్న ప్రమాదం గురించి పిల్లలకు వివరించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులను స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కాలువ ఉదృతంగా ప్రవహిస్తున్న సమయంలో జారిపడితే కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, ఆ తరువాత తల్లిదండ్రులు బాధపడటం తప్ప చేసేది ఏమీ ఉండదని తెలిపారు.

ప్రథమ ర్యాంక్ విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఇంటర్ ద్వితీయలో 1000 కి 985 మార్కులు తో రాష్ట్రంలో అకౌంట్స్, టెక్స టేషన్ గ్రూపులో స్టేట్ ప్రథమ ర్యాంక్ సాధించిన కె. రిజ్వానాని గురువారం కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యా పకులు కళాశాల అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానించారు. ఇంటర్ లో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంక్ సాదించిన కె రిజ్వానా మచిలీపట్నం లేడీ యాంప్తిల్ విద్యార్ధిని. నిరుపేద కుటుంబం లో పుట్టి కరోనాలో తండ్రిని కోల్పోయినా మనోధైర్యంతో దాతలు సహకారం తో చదువుకుని నేటి యువతర కే రిజ్వానా ఆదర్శంగా నిలిచిందని వక్తలు కొనియాడారు. ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనందకుమార్, కళాశాల ఆభివధి కమిటీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు, మెంబెర్స్ అడ్వకేట్ లంకిశెట్టి బాలాజి, అర్బన్ బ్యాంకు చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 3500 రూపాయల క్యాష్ ప్రైజ్ అందచేశారు.

మెరిసిన విద్యా కుసుమం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : బాపులపాడు మండలం రంగన్నగూడెంకు చెందిన విద్యార్థిని పుట్టి భవానీ ఇంటర్మీడియట్ రెండోవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 978 మార్కులు సాధించి తన సత్తా చాటింది. 10 ఏళ్ల క్రితం తండ్రి పుట్టి వీర్రాజు మరణించాడు. తల్లి కృష్ణకుమారి తన రెక్కల కష్టం తో భవానీని చదివించింది. మెదటి సంవత్సర ఇంటర్ ఫలితాల్లో 470 కి 460 మార్కులు సాధించింది. పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులుగాను 600 మార్కులు సాధించి సత్తా చాటుకొంది. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అద్భుతంగా మార్కులు సాధించి భవానీని గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

దాసరి నాగభూషణంకు ఘన నివాళి

ప్రజాశక్తి- గన్నవరం : పేదల హక్కుల కోసం రాష్టంలో అనేక పోరాటాలు చేసి దాసరి నాగభూషణం అని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ముక్కమాల ఉమామహేశ్వరవు అన్నారు. గురువారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ దాసరి నాగభూషణం 15వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరవు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలోవిద్యార్ధి నాయకుడుగా ప్రముఖ పాత్ర వహించిన దాసరి.1955లో నూజివీడు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. గన్నవరం సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి,కట్టవరపు విజయ రావు, రమేషు బాబు, సిహెచ్ వెంకటేశ్వరవు, గోళ్ల రామచంద్రావు పాల్గొన్నారు.

శోభాయాత్రను ప్రారంభిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి

సహస్ర చండీయాగం ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ఆధ్వర్యంలో సహస్ర చండీయాగం గురువారం ప్రారంభమైంది. శక్తి పీఠాధిపతులు కరుమారి దాసు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో తొలుతగా 108 మంది ముత్తైదువలతో శోభ యాత్రను నిర్వహించగా విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఈ యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఈ యాత్రలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి, సునీత, సుందరి తదితరులు పాల్గొన్నారు. యాత్ర వైవి రావు ఎస్టేట్స్ నుండి ప్రారంభమై యాగశాల వద్దకు చేరుకొంది. శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రధాన యాగశాల వద్ద సంకల్ప క్రతువుని నిర్వహించారు. దేశంలో మొట్టమొదటి సారిగా 72 అడుగులు ఎత్తులో ఏర్పాటు చేసిన మహాచండీ మట్టి విగ్రహాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సందర్శించుకున్నారు. యాగశాల ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు.

ఆదర్శప్రాయుడు భగీరథ మహర్షి

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ భగీరథుడు మహర్షి జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కె.ఎల్.రావు నగర్‌లోని దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి

చిత్రపటానికి కర్నాటి రాంబాబు పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సగరుల ఆరాధ్యదైవం భగీరథ మహర్షి అని సీఎం జగన్మోహన్‌రెడ్డి సగర సంఘానికి పెద్దపీట వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క గోపాలరావు, సయ్యద్ కరీముల్లా, ఎమ్. జోషి కుమార్, కర్నాటి రాంబాబు, జి.దుర్గారావు, బాబి, వలీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంచికచర్ల తహశీల్దార్‌గా శంకరరావు

ప్రజాశక్తి కంచికచర్ల: కంచికచర్ల తహశీల్దార్‌గా పి.శంకరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన వి.రాజకుమారిని సబ్‌కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో సీసీఎల్‌ఏలో పనిచేస్తున్న శంకరరావును కంచికచర్లకు బదిలీ చేశారు.

డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల గ్రామంలో చెరువు కట్ట

సమీపంలో గల చెత్త డంపింగ్ యార్డ్‌ను, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని గురువారం డివిజినల్ పంచాయతీ అధికారి డి.చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మొక్కలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంచికచర్ల ప్రధాన రహదారి పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాసరావు, ఎంపీడీవో కె బాలశంకరరావు, ఈఓపిఆర్డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కనగల రవికుమార్, మీర్జావలి పాల్గొన్నారు.

కార్మిక శాఖ స్థలాన్ని వైసిపి కార్యాలయానికి ఇవ్వడంపై

వామపక్షాల నిరసన దీక్ష

చెరువు సెంటర్‌లో నిరసన దీక్షలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురం లేబర్ కాలనీలోని కార్మిక శాఖ స్థలంలో వైసిపి కార్యాలయానికి స్థలం కేటాయించటం సరికాదంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చెరువు సెంటర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద సీపీఎం, సీపీఐ నాయకులు గురువారం ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యాధరపురంలోని కార్మిక శాఖకు చెందిన 1.10 ఎకరాల విలువైన భూమిని వైసిపి కార్యాలయానికి కేటాయించేలా విఎంసి కౌన్సిల్లో తీర్మానం చేసేందుకు అధికార పార్టీ కుయుక్తులు పన్నుతోందన్నారు. కార్పొరేషన్ యాక్ట్‌కు భిన్నంగా పది అంశాలను మేయర్ ర్యాడిఫికేషన్ కోసం సిద్ధం చేయడం సరికాదన్నారు. ఎవరికి వారు వాటాలు పంచుకునే పనిలో ఉన్నారని విమర్శించారు. ఏడాదికి రూ.వెయ్యి చొప్పున 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. పార్టీ కార్యాలయాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం సరికాదన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అక్కడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్మాణం చేయాలన్నారు. 25 ఎకరాల కార్మిక స్థలంలో పదెకరాలు స్టేడియం నిర్మాణం కోసం కేటాయించినా ఇప్పటివరకూ నిర్మించలేదన్నారు. ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసేందుకు పాలక పక్షానికి ఆనవాయితీగా మారిందన్నారు. కమ్యూనిస్టులు లేని లోటు ప్రజలు గమనిస్తున్నారని, ఎన్‌ఓసిని నిలుపుదల చేయాలని, ఇక్కడి ఎమ్మెల్యే వెలంపల్లి దీనిపై ఆలోచన చేయకపోతే వాపమక్ష పార్టీల ఆద్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.సూరిబాబు, కుండనాల శేషుమణి, కాంతారావు, బి.పుల్లారావు, సుకుంద, సుదర్శన్, సిపిఐ నాయకులు టి.పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, యు.శివప్రసాద్ రాజు, వై.జోసఫ్, కె.భార్గవ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: కెబిఎన్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలను సాధించినట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో వోకేషనల్ కోర్సులకు సంబంధించి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సులో మొదటి సంవత్సరం పరీక్షల్లో తమ విద్యార్థిని మంగం హర్షిణి 500 మార్కులకు 492 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమంగా నిలిచిందని పేర్కొన్నారు. అలాగే అదే కోర్సుకు చెందిన దేవరబోయిన భూమిక 500 మార్కులకు 489 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇద్దరూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని వివరించారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులను సత్కరించారు. అదేవిధంగా ఎంపీసీ, బైపీసీ కోర్సులకు సంబంధించి వెయ్యి మార్కులకుగాను 970 మార్కులు దాటిన విద్యార్థులు పలువురు ఉన్నారని వివరించారు. వారిని తీర్చిదిద్దిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి అన్నం రామకష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి కుటుంబానికి వాసిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-భవానీపురం

విద్యాధరపురం కుమ్మరిపాలెంకు సమీపంలోని లోటస్ అపార్ట్‌మెంట్‌లో వేధింపుల కారణంగా మరణించిన చిన్నారి కుటుంబాన్ని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. చిన్నారిపై వేధింపులతో సూసైడ్ చేసుకున్న ఘటన అందరినీ కలచి వేసిందని, నిందితుడు వినోద్ జైన్‌కి జీవిత ఖైదు విధించటం బాధిత కుటుంబానికి కొంత ఊరట కల్పించిందన్నారు. ఈ కేసులో శిక్ష ప్రతి ఒక్కరికీ హెచ్చరిక లాంటిదన్నారు. అలాగే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ చిన్నారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బుద్ధారం వెంకటరావు, చేతి వృత్తుల సంఘం నాయకులు రాచాకుల శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు లంక గోవిందరాజులు, రజక ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కుందేటి వీర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రాజా వాసిరెడ్డి జయంతి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: దేశంలోనే తొలిసారిగా బ్రిటీష్ పాలకులపై కత్తి పట్టి పోరాటం చేసిన యోధుడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు అని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ పేర్కొన్నారు. మండల పరిధిలోని అనిగండలపాడు గ్రామంలోని శివాలయంలో గురువారం రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు

లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి అమరావతి సష్టికర్తగా ఆంధ్రను రాజు వెంకటాద్రినాయుడు పాలించారని, ధరణి కోట (అమరావతి) కేంద్రంగా 33 సంవత్సరాల పాటు సంస్థన అధ్యక్షుడిగా మంచి పరిపాలనను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ రామారావు, పెనుగంచిప్రోలు సొసైటీ అధ్యక్షుడు గింజుపల్లి నరసింహారావు, కంచేటి శ్రీనివాసరావు, లక్ష్మయ్య, వున్నాం శ్రీనివాసరావు, శేషు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై పది బయో టాయిలెట్లు

దుర్గగుడి పాలకమండలిలో పలు కీలక నిర్ణయాలు

సమావేశంలో మాట్లాడుతున్న దుర్గగుడి చైర్మన్ రాంబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి పాలకమండలి సమావేశం గురువారం వన్‌టౌన్‌లోని బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి మీటింగ్ హాలులో సమావేశం జరిగింది. సమావేశం అనంతరం దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ పాలక మండలి సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. వేసవి దష్ట్యా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. అన్నదాన భవనం, ప్రసాదం పోటుకి త్వరలోనే టెండర్లకు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కొండపై కెనరా బ్యాంక్ ఏటిఎం ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఇక సాయంత్రం సమయంలోనూ అన్నదానం వంద మందికి నిర్వహించాలని నిర్ణయించామని, యాత్రికుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. మరోవైపు భక్త జన దర్బార్ ప్రతి నెలా రెండో గురువారం నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. దాతలకు నెలకు ఒకసారి అంతరాలయ దర్శనం కల్పిస్తున్నామన్నారు. కొండపై భాగంలో విధంగా కొండ దిగువన పొంగళ్ల షెడ్డు ఏర్పాటుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. అవసరమైన చోట్ల మహిళలు, భక్తులు ఇబ్బందులు పడకుండా పది బయో టాయిలెట్స్ నిర్మాణంకు ఆమోదం తెలిపామన్నారు. దుర్గగుడి దర్శనం కోసం వచ్చే యాత్రికుల సౌకర్యార్థం నూతనంగా క్యూ లైన్ల నిర్మాణం కోసం రూ.13 కోట్లతో టెండర్లు ఆహ్వానించామన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని మే 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్న మహాయజ్ఞంకు దుర్గగుడి తరఫున తమవంతు సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకష్ణ, చింతా సింహాచలం, దేవిశెట్టి బాలకష్ణ, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, కొలుకులూరి రామ సీత, అల్లూరి కష్ణవేణి, తొట్టడి వేదకుమారి, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కల్యాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.